మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

సామాగ్రి పంపిణీ కేంద్రాలు సిద్ధం చేయాలి..

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవినాయక్

కేంద్రాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 20 ప్రభాతవార్త : ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రవినాయక్ చెప్పారు. శుక్రవారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి జడ్చర్ల పట్టణంలోని బిఆర్ఆర్ కళాశాలలో ప్రతిపాదిత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. సామాగ్రి పంపిణీకి ఎన్నికల సంఘం నిర్దేశించిన సూచనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా కేంద్రాలు ఉండాలని, అలాగే ఈవిఎంల కమిషనింగ్, భద్రత అవకాశాలను పరిశీలించారు. కళాశాల గదులను, అంతేకాక అధికారులు, సిబ్బంది తదితరులకు అవసరమైన సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం జడ్చర్ల రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావుతో మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారమే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైతే మోడిఫికేషన్‌లను చేయాలని సూచించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ సందర్భంగా సిబ్బందికి, అధికారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని, అంతేకాక ఈవిఎంలు భద్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉందని అవసరమైన బారికేడింగ్, పోలీస్ బందోబస్తు, వాహనాల పార్కింగ్, టాయిలెట్లు అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ వెంట జడ్చర్ల తహసిల్దార్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

భైరంకొండ గ్రామంలో పోలింగ్ బూత్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట ప్రతినిధి,అక్టోబరు 20 ప్రభాతవార్త : మండల పరిధిలోని భైరంకొండ గ్రామ పంచాయతీలోని పోలింగ్ బూత్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. గ్రామ పంచాయతీలో గల 124 అంగన్‌వాడి సెంటర్ (పాత పాఠశాల) భవనము, 125 యుపిఎస్ రెండు కేంద్రాలు ఉండగా 124 పోలింగ్ కేంద్రానికి పరిశీలించి పాతభవనం ఉండడంతో భవనం కూల్చివేసి ఆ స్థానంలో కొత్త భవన నిర్మాణ పనులను పరిశీలించి ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో నిర్మాణ పనులు వేగంగా చేయాలని ఎన్నికల నాటికి నిర్మాణం పూర్తి చేయాలన్నారు. లేని ఎడల గ్రామ పంచాయతీ భవనంలో కొనసాగుతున్న అంగన్‌వాడి కేంద్రంలో పోలింగ్ కేంద్రానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. తనిఖీ సమయంలో ఆర్డీఓ రాంచందర్, తహసిల్దార్ రాణా ప్రతాప్‌సింగ్, అంగన్‌వాడి టీచర్ పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

రావుల చేరికతో బీఆర్ఎస్‌లో నూతనోత్సాహం..!!

-స్వాగతించిన ఎమ్మెల్యే ఆల ఇతర నేతలు

భూత్పూర్,అక్టోబర్ 20,ప్రభాతవార్త:టీడీపి సీనియర్ నాయకుడు,మాజీ ఎంపి రావుల చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,ఐటి,పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు మంత్రి నిరంజన్‌రెడ్డి,ఎంపి రాములు,మాజీ ఎంపి మంద జగన్నాథం,దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో రావులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. రావుల బీఆర్ఎస్‌లో చేరడంపట్ల పలువురు నేతలు హర్షం వ్యక్తం చేశారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలో సీనియర్ నాయకుడిగా,టీడీపికి ముఖ్యనేతగా,ఎంపిగా సేవలందించిన రావుల చంద్రశేఖర్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం వల్ల టీడీపీ అనుయాయులు,పార్టీ అభిమానులు,పలువురు నాయకులు స్వాగతిస్తు రావుల చేరడం వల్ల రావుల అభిమానులు బీఆర్ఎస్‌లో చేరతారనే ఊహాగానాలు బాహాటంగా వినవస్తున్నాయి.బీఆర్ఎస్‌లో చేరిన రావు లను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఘనంగా సత్కరించి స్వాగతించించారు.

రావులను కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కేటీఆర్

అశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా..

మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి

అమరచింత, అక్టోబర్20,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సహకారంతో మక్తల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేశానని ప్రజలు మళ్లీ ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని మక్తల్ నియేజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెంరామ్మోహన్ రెడ్డి అన్నారు.శుక్రవారం ఆత్మకూరు మండలం కేంద్రంలోని సాయి తిరుమల ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలోవర్గాలకు సంక్షేమపథకాలు అమలుచేసిన ఘనత టిఆర్ఎస్‌ప్రభుత్వానికే దక్కిందని,దేశంలో ఏరాష్ట్రంలో అమలుకాని సంక్షేమపథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలుచేసిన ముఖ్యమంత్రికి తెలంగాణప్రజలు మరోసారి రుణం తీర్చుకోవడానికి అవకాశం ఇవ్వాలన్నారు.అలాగే టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి టిఆర్ఎస్ కార్యకర్త గడపగడపకు వెళ్లి సంక్షేమ పథాకలను ప్రజలకు వివరించాలని ఆయన కార్యకర్తలను కోరారు. కాంగ్రెస్,బిజెపి పార్టీలు అమలు ,కాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేయడానికి ప్రతిపక్ష,పార్టీలు హామీలు గుప్పిస్తున్నాయని అలాంటి హామీలు నమ్మకుండా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవికుమార్ యాదవ్,ఎంపీపీ బంగారు శ్రీనివాసులు,జెడ్పిటిసి శివరంజని,సింగిల్ విండో అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్,వీరి తో పాటు టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చిట్టెం రామ్మోహన్ రెడ్డి

గత పాలకుల పుణ్యమా.. నిరక్షరాస్యులైన బహుజనులు..!

పల్లెపల్లె కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో సరితమ్మ

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ

ధరూర్,అక్టోబరు 20 ప్రభాతవార్త : మండల పరిధిలోని కొత్తపాలెం, కొత్తపాలెం తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరితమ్మ పల్లెపల్లె ప్రచార కార్యక్రమంలో భాగంగా అభ్యర్థి సరితమ్మ, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ బండ్ల లక్ష్మిదేవితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మకు మహిళలు గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. మహిళలతో కలిసి బతుకమ్మ పాటకు బొడ్డెమ్మ వేసి పలకల కొల్లు నృత్యం చేస్తూ కోలాహలంగా కొత్తపాలెం గ్రామం మారింది. సరితమ్మ మాట్లాడుతూ గత పాలకుల పుణ్యమా గద్వాల నియోజకవర్గంలో బహుజన బిడ్డలు నిరక్షరాస్యులై, నిరుద్యోగ యువతగా మారడంతో బాల్య వివాహాలు జరుగుతున్నాయన్నారు. గద్వాల మార్పు కోసమై బహుజన బిడ్డగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని సరితమ్మ కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి చేతులురాని ఒకే కుటుంబ నాయకుల పరిపాలనతోనే గ్రామాలు అభివృద్ధి చెందలేదని, రోడ్లు, పాఠశాల, మౌలిక సదుపాయాలు లేక గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలను పరిష్కరిస్తానని సరితమ్మ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందిరమ్మ రాజ్యం, ప్రతీ ఇంటా సౌభాగ్యం, కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సరితమ్మ అన్నారు. వృద్ధులు, వితంతువులకు, వికలాంగులకు, చేనేత, కల్లుగీత కార్మికులకు చేయూతగా 4 వేల రూపాయలు, రైతులకు ఒకేసారి 2 లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ ఇంటికి 5 లక్షలు, రైతుబంధు కింద ఏటా ఎకరానికి 15 వేలు, కౌలురైతులకు 12 వేల రూపాయలు, రూ. 500లకే సిలిండర్ ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ బండ్ల లక్ష్మిదేవి చంద్రశేఖర్‌రెడ్డి, పాతపాలెం శ్రీనివాస్‌గౌడ్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మాజీ జడ్పీటిసి కర్రెన్న, తిమ్మారెడ్డి, మహానందిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కొత్తపాలెం ఆటో నరసింహులు, కృష్ణ, మత్రినాయక్, విఠల్‌నాయక్, రవింద్రనాయక్, రామ్‌నాయక్, వీర్‌నాయక్, తిమ్లనాయక్, బుచ్చన్న, ద్యాగ గోవింద్, రమేష్, వడ్ల గణేష్, కోతులగిద్ద మాజీ సర్పంచ్‌లు రంగన్న, జమ్మన్న,కర్రెన్న, రంగస్వామిగౌడ్, గోవింద్, జంగిలప్ప, నర్సన్నగౌడ్, పార్చర్ల రాములు, గుడ్డెందొడ్డి పల్లెన్న, నాగన్న, దేవన్న, కపట్రాల వెంకట్రాములు, నరసింహులు పాల్గొన్నారు.

మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ

బిఆర్ఎస్ మేనిఫెస్టోకు ప్రజల నీరాజనాలు..!

రేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్నబియ్యం
ఎన్నికలప్పుడు మాత్రమే కనబడే వారిపట్ల జాగ్రత్తగా ఉండాలి
ఆ పూట నాయకులది ప్రజాసేవ ఎలా అవుతుంది
పార్టీ చేరికల సందర్భంగా మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 20 ప్రభాతవార్త : సీఎం కెసిఆర్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో అద్భుతంగా ఉందని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్ని అమలవుతాయని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. తెలంగాణలో తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రైతుభీమా తరహాలో కెసిఆర్ భీమా అమలు చేస్తామని ఆయన అన్నారు. ఇందుకోసం కెసిఆర్ భీమా ఇంటింటికి ధీమా పథకం తీసుకువస్తున్నట్లు వెల్లడించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బికెరెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు అంబుజాదేవి, శాంతమ్మ, రాధ, మాధవి, పుష్ప, బుగ్గప్ప,శేఖర్, నరేష్, ఉదయ్, వెంకటేష్,అమర్, వీరేష్, ప్రశాంత్, సమీర్, ఫైజాన్, తన్వీర్ సహా సుమారు 100 మంది మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. సీఎం కెసిఆర్ మేనిఫెస్టో ప్రకటించారంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందనే విశ్వాసం ప్రజల్లో ఉందని తెలిపారు. అందుకే సీఎం కెసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని అన్నారు. గతంలో హామీ ఇవ్వకపోయినా రైతుబంధు, రైతుభీమా, దళితబంధు వంటి పథకాలను అమలు చేశారని అన్నారు. ఇప్పుడు సీఎం కెసిఆర్ నోటినుంచి మాట వచ్చిందంటే ఆరు నూరైనా అమలుచేసి తీరుతారని తెలిపారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన పేద మహిళలకు ప్రతినెల రూ. 3 వేల చొప్పున భృతి చెల్లిస్తామన్నారు. తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సన్న బియ్యం పథకం అమలు చేస్తామన్నారు. రైతుబంధు మొత్తాన్ని రూ. 16 వేలకు దశల వారిగా పెంచుతామన్నారు. పవర్ పాలసీ, అగ్రికల్చర్ పాలసీ తదితర పాలసీలన్నింటిని యథాతథంగా కొనసాగిస్తామన్నారు. పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరల నుంచి పేదలకు ఉపశమనం కల్పించేందుకు అర్హులైన పేద కుటుంబాలకు రూ. 400లకే సిలిండర్ అందిస్తామని అన్నారు. తెలంగాణలో పటిష్టంగా అగ్రవర్ణ పేదలకు కూడా అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రి చెప్పారని వెల్లడించారు. ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ ప్రభుత్వమే ఎన్నికవుతుందని మహబూబ్‌నగర్ నుంచి తాను లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు చెబుతున్నారని తెలిపారు.

ఆ పూట నాయకుల పట్ల జాగ్రత్త అవసరం...

ఎన్నికలప్పుడు మాత్రమే కనబడే నాయకుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ కోరారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన ప్పుడు నియోజకవర్గానికి వచ్చి ప్రజలను ఏదో విధంగా రెచ్చగొట్టి ఓట్లు రాబట్టాలని ప్రయత్నించే వారిని ప్రజలు చీదరించుకుంటున్నారని ఆయన అన్నారు. ఒకప్పుడిలా కులమతాల గొడవలతో లబ్ధిపొంది ఎన్నికల్లో గెలవాలనే కుట్రలు ఇప్పుడు నడవవన్నారు. ఆపూట నాయకులది ప్రజాసేవ ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఎన్నికలు ముగిసిన మరుసటి రోజునుంచే గాయబ్ అయ్యేవారు ఈ ప్రాంతానికి, ప్రజలకు ఏం సేవ చేస్తారని అన్నారు.365 రోజులు ప్రజల మధ్య ఉండి పనిచేసేది ఎవరు అప్పుడప్పుడే వచ్చి ఓట్లు అడిగేదెవరో గమనించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతిపక్షాలది భ్రమ..!

- కేసీఆరే మళ్లీ సీఎం..వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- పేరు ఊరు..లేని
నాయకుడు ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడుతున్నరు..

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 20, ప్రభాతవార్త : ప్రతిపక్షాలు ఉట్టి భ్రమలో ఉన్నారని, ఎవరెన్ని కుట్రలు చేసినా ప్లాన్‌లు వేసినా మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ పార్టీ అని సీఎం అయ్యేది కేసీఆరే అని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తేల్చిచెప్పారు. జడ్చర్లలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మొన్న జరిగిన జడ్చర్ల ప్రజాశీర్వాద సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారన్నారు. జడ్చర్లలోని ప్రతి వార్డు, కాలనీ నుంచి 15వేల మందికి వరకు తరలివచ్చారన్నారు. గ్రామాల నుంచి ప్రజలు తరలిరావడానికి వాహనాలు సరిపోలేదన్నారు. ఎవరు ఎన్ని కారుకూతలు కూసినా, ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రతి ఇంటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాల అందాయన్నారు. గతంలో రోడ్డు సమస్య, దవాఖానలు, తాగునీటి ఇబ్బందులపై తరుచూ వార్త పత్రికల్లో రోజూ ఏదో ఒక వార్త వచ్చేదని ప్రస్తుతం అలాంటి ఇబ్బదులు లేవన్నారు. జడ్చర్ల ప్రజలకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని, మున్ముందు మరింత అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందిస్తామన్నారు. మొన్న సీఎం సభపై ఓ నాయకుడు ప్రెస్‌మీట్ పెట్టాడని వాళ్లేం చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఓ పేరు, ఊరు తెలియని బీజేపీ నాయకుడు ప్రెస్‌మీట్ పెట్టి ఇష్టారీతిగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. ఆయన పెద్దమనిషి వ్యక్తిగతంగా విమర్శించదలుచుకోలేదన్నారు. సీఎం సభ విజయవంతమైనందునా జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ కోడ్గల్ యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మీరవీదర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ.వి.యం,వి.వి.ప్యాట్‌ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతం

జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 20,ప్రభాతవార్త : అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు వనపర్తి జిల్లాలో ఉపయోగించాల్సిన ఈ.వి.యం.లు, వి.వి.ప్యాట్‌లను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు.శుక్రవారం మధ్యాహ్నం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కంప్యూటర్ ద్వారా మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఇప్పటికే ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తి చేసుకోవడం జరిగిందని,ఇప్పటి వరకు జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఉన్న ఈ.వి.యం లు మొదటి ర్యాండమైజేషన్ పూర్తి అయ్యాక రిటర్నింగ్ అధికారికి అప్పగించడం జరుగుతుందన్నారు.వనపర్తి నియోజకవర్గంలో 296 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఎన్నికల నిర్వహణకు 25 శాతం అదనంగా ఈ.వి.యం లను రిటర్నింగ్ అధికారికి అప్పగిస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో మొత్తం 453 కంట్రోల్ యూనిట్లు,582 బ్యాలెట్ యూనిట్లు,446 వి.వి.ప్యాట్‌లు అందుబాటులో ఉండగా వాటిని కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి 25 శాతం అదనంగా కలుపుకొని 415 వి.వి.ఫ్యాట్ లను రిటర్నింగ్ అధికారికి అప్పగించారు.ఎన్నికల రోజున ఏదైనా సమస్య తలెత్తి ఈ.వి.యం లు పనిచేయాని పక్షంలో లో వెంటనే ఏర్పాటు చేసేందుకు గాను అదనంగా 25 శాతం ఈ.వి.యంలు 40 శాతం వివి ప్యాట్‌లు అప్పగించడం జరుగుతుందన్నారు.రిటర్నింగ్ అధికారికి అప్పగిస్తున్న ఈ.వి.యం ల జాబితాను రిటర్నింగ్ అధికారితో పాటు రాజకీయ పార్టీలకు ప్రతులను ఇస్తున్నట్లు తెలిపారు.రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు.ఆర్డీవో పద్మావతి,ఈ.వి.యం నోడల్ అధికారి నుషిత,తహసీల్దార్ యాదగిరి,సి సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.జే.పి నుండి పి.శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నుండి ఎస్.వెనాచారి,ఎం.ఐ.యం నుండి యం,ఏ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లాలో ఈ.వి.యం. వి.వి ప్యాట్ల మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి..

ఈవీఎం యంత్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు నాగర్‌కర్నూల్ జిల్లాలో నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో ఎన్నికల కోసం ఉపయోగించాల్సిన ఈ.వి.యంలు, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్‌లను ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసి రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల సమక్షంలో ఆయా నియోజకవర్గాల స్ట్రాంగ్ రూములకు తరలించినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం కన్ఫరెన్స్ హాల్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధల సమక్షంలో కంప్యూటర్ ద్వారా మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. అనంతరం జిల్లా ఈవీఎం గోదాంలో భద్రపరిచిన ఈవీఎంలను ర్యాండమైజేషన్ ప్రకారం కేటాయించిన నెంబర్ల ఈవీఎంలను ఆయా నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్‌కు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే ఫస్ట్ లెవల్ చెకింగ్ పూర్తి చేసుకోవడం జరిగిందని, ఇప్పటి వరకు జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఉన్న ఈ.వి.యంలు మొదటి ర్యాండమైజేషన్ పూర్తయ్యాక రిటర్నింగ్ అధికారికి అప్పగించారు. నాగర్‌కర్నూల్ 81 నియోజకవర్గంలోని 259 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఎన్నికల నిర్వహణకు 25 శాతం అదనంగా కంట్రోల్ యూనిట్లు 323, బ్యాలెట్లు 323, వీవీ ప్యాట్లు 40 శాతం అదనంగా 362 వీవీ ప్యాట్లను, అచ్చంపేట 82 నియోజకవర్గంలో 265 పోలింగ్ కేంద్రాలు ఉండగా 25శాతం అదనంగా 331 కంట్రోల్ యూనిట్లు, 331 బ్యాలెట్ల యూనిట్లు, 40 శాతం అదనంగా వీవీ ప్యాట్ల 371, కొల్లాపూర్ 85 నియోజకవర్గంలో 269 పోలింగ్ కేంద్రాలు ఉండగా 25 శాతం అదనంగా కంట్రోల్ యూనిట్లు 336, బ్యాలెట్ల యూనిట్లు 336, 40 శాతం అదనంతో 376 వీవీ ప్యాట్లతో సహా ఈ.వి.యంలను సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారికి అప్పగిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1306 కంట్రోల్ యూనిట్లు, 1164 బ్యాలెట్లు యూనిట్లు, 1307 వి.వి ప్యాట్లు అందుబాటులో ఉండగా వాటిని కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి 25 శాతం అదనంతో కలుపుకొని కంట్రోల్ యూనిట్లు, 990 బ్యాలెట్లు యూనిట్లు, 990, 40శాతం అదనంగాకలుపుకొనివి.వి.ప్యాట్లను1109 నాగర్‌కర్నూల్,అచ్చంపేట,కొల్లాపూర్‌నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు అప్పగించారు. ఎన్నికల రోజున ఏదైన సమస్య తలెత్తి ఈ.వి.యంలు పనిచేయని పక్షంలో వెంటనే ఏర్పాటుచేసేందుకు గాను 25శాతం ఈ.వి.యంలు 40శాతం వీవీప్యాట్లు అప్పగించడం జరుగుతుందన్నారు.రిటర్నింగ్ అధికారులు అప్పగిస్తున్న ఈ.వి. యంల జాబితాను రిటర్నింగ్ అధికారితో పాటు రాజకీయ పార్టీలకు ప్రతులను ఇస్తున్నట్లు తెలిపారు. రిటర్నింగ్ అధికారులు తమకు అప్పగించిన ఈవీఎంలను అత్యంత పకడ్బందిగా బందోబస్తు మధ్యన తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలు నూతన మార్కెట్ యార్డులో కొల్లాపూర్ నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలు పీజీ కళాశాలలో, అచ్చంపేట నియోజకవర్గానికి సంబంధించిన ఈవీఎంలు జేఎంజే పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలలో భద్రపరచనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు కుమార్‌దీపక్, వెంకట్‌రెడ్డి, గోపిరామ్, సీతారామారావు, జాకీర్‌అలీ,రఘు,ఆయాపార్టీల ప్రజా ప్రతినిధులు వెంకటయ్య, రాజ వర్ధన్‌రెడ్డి, బాలకృష్ణ, హుస్సేన్, శివశంకర్ తదితరులు ఉన్నారు.

లక్ష్మన్న వెంటే ఉంటాం..లక్ష మెజార్టీకి కృషి చేస్తాం..!

పార్టీలో చేరుతున్న చెన్నారెడ్డిపల్లి కార్యకర్తలు

మహబూబ్‌నగర్ బ్యూరో/నవాబుపేట అక్టోబర్ 20, ప్రభాతవార్త : జడ్చర్లలో సిట్టింగ్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికే తమ మద్దతు ఉంటుందని, లక్ష మెజార్టీ సాధించే దిశగా కృషి చేస్తామని బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు చెబుతున్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలోకి నిరంతరంగా వలసలు కొనసాగుతున్నాయి. జడ్చర్ల మున్సిపాలిటీలోని 2వ వార్డుతోపాటు పట్టణంలోని వివిధ వార్డులకు చెందిన 40మందికి పైగా యువకులు బీఆర్ఎస్‌లో చేరారు.బాలానగర్ మండలం గౌతాపూర్,ఉడిత్యాలకు చెందిన బీఆఎస్పీ నాయకులు 10మంది, కాంగ్రెస్ నాయకులు 10మంది ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.

బలవంతంగా కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు.. నవాబుపేట మండలం చెన్నారెడ్డి గ్రామానికి చెందిన 30మంది బీఆర్ఎస్ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ నేతలు బలవంతంగా పార్టీలో చేర్చుకున్నారని, కాంగ్రెస్ దౌర్జన్యాన్ని సహించమని, అభివృద్ధి వైపే తమ అడుగులు వేస్తామని తేల్చిచెప్పారు. ఈమేరకు 30మంది కాంగ్రెస్‌లో చేరిన కార్యకర్తలు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో సొంతగూటికి చేరుకున్నారు. ఇకపై ఎంతటి ప్రలోభాలకు గురిచేసినా తాము పార్టీ మారేది లేదని స్పష్టం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఐదుగ్య

ఉగాదిలోపు గార్లపాడు గ్రామాన్ని
కొత్త మండలంగా ఏర్పాటు చేస్తా :ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కోయిల్‌కొండ, అక్టోబరు 20 ప్రభాతవార్త : వచ్చే ఉగాదిలోపు కోయిల్‌కొండ మండలంలోని గార్లపాడు గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేస్తానని నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి ప్రజల హర్షాతిరేకాల మధ్య ప్రకటించారు. శుక్రవారం మండలంలోని దమాయపల్లి, గార్లపాడు, అభంగపట్నం, కానాయపల్లి, గంగానాయక్ తండా తదితర గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటిస్తూ మాట్లాడారు. కోయిల్‌కొండ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచానని, అభివృద్ధి చేసే టిఆర్ఎస్ పార్టీని ఆదరించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని ప్రతి గ్రామానికి రోడ్లువేసి మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటిని అందించడం జరుగుతుందన్నారు. మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు మంచినీరు సరఫరా అవుతుందన్నారు. అభివృద్ధి చేసే పార్టీని ఆశీర్వదిస్తే మండలాన్ని మరోసారి మరింత అభివృద్ధి చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు ఎస్. రవిందర్‌రెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ, మండల సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి,జిల్లా రైతు కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్, పార్టీ సీనియర్ నాయకుడు భీంరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి రాజవర్ధన్‌రెడ్డి, కానాయపల్లి సర్పంచ్ సత్యమ్మ నాగయ్య, నాయకులు రమేష్‌నాయక్, అభంగపట్నం సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ డా. చంద్రయ్య, నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

అంబేద్కర్‌నగర్‌లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం..

దేవరకద్ర,అక్టోబరు 20 ప్రభాతవార్త: దేవరకద్రలోని అంబేద్కర్‌నగర్‌లో శుక్రవారం బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.స్థానిక మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు అధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఈఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఇంటింటికి తిరిగి తమకే ఓట్లు వేయమని అభ్యర్థించారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి అత్యధికంగా ఓట్లేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.పార్టీ చేపట్టిన ప్రజాసంక్షేమపథకాలను, ఎన్నికలమెనిఫెస్టోను ప్రజలకు ఉస్కిళ్ళ వెంకట్రాములు వివరించారు.బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి,వీరప్పయ్య దేవస్థానం చైర్మెన్‌శివానంద్,పార్టీ పట్టణఅధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్,వెంకటేశ్,బాలస్వామి నాయకులు కొండ భాస్కర్‌రెడ్డి,దొబ్బులిఅంజనేయలు,జగన్,మెడికల్‌షాపురాము,యుగేందర్‌రెడ్డి,చల్మారెడ్డి,రాధాకృష్ణ,నరేశ్,సయ్యద్‌గౌస్,జకీలతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు...

-కాంగ్రెస్‌పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన పలువురు నాయకులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 20 ప్రభాతవార్త:పార్టీలకతీతంగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని, ఎమ్మెల్యేతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీని వీడి పలువురు బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. తిమ్మాజీపేట మండలం కోడుపర్తి, బిజినపల్లి మండలం ముమ్మాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మైబూస్, నక్క బంగారయ్య, కుర్మయ్య, నాగయ్య, వెంకటపతి, నర్సింహ్మ, రాములు, వెంకటయ్య, బాలయ్యలతో పాటు మరికొందరు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి హయంలోనే మా గ్రామాలతో పాటు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

ఏకశిలా పాఠశాల భవనాన్ని పరిశీలించిన ఆర్డీఓ..

ఎన్నికల అధికారులకు శిక్షణ కోసం పాఠశాల ఎంపిక

ఇటిక్యాల,అక్టోబరు 20 ప్రభాతవార్త : అలంపూర్ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులకు శిక్షణ ఇచ్చేందుకుగాను శుక్రవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా సమీపంలో ఉన్న ఏకశిలా ఇంటర్నేషనల్ పాఠశాల భవనాన్ని గద్వాల ఆర్డీఓ చంద్రకళ పరిశీలించారు. ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులకు ఎన్నికల కమిషన్ ఆదేశాలు, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరకు పాఠశాల భవనం శిక్షణకు అనువుగా ఉండడంతో ఈ భవనాన్ని పరిశీలించినట్లు ఎర్రవల్లి కొత్త మండల ఇంఛార్జి తహసిల్దార్ నందిని తెలిపారు. అదే విధంగా ఈ నెల 5వ తేదీన పాత ఎర్రవల్లి గ్రామంలోని బిసి కమ్యూనిటీ హాల్‌లో కొత్త ఎర్రవల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని మంత్రి నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. ఈ కార్యాలయంలో కొనసాగుతున్న మరమ్మతు పనులను ఆర్డీఓ చంద్రకళ పరిశీలించారు. కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ హెడ్ క్వార్టర్ తహసిల్దార్ మంజుల, ఎర్రవల్లి మండల ఇంఛార్జి తహసిల్దార్ నందిని, ఆర్ఐలు సుదర్శన్‌రెడ్డి, నరేష్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వానికి లిక్కర్‌పై ఉన్న ధ్యాస నిరుద్యోగ యువతపైలేదు

మక్తల్,అక్టోబరు20 ప్రభాతవార్త : రాష్ట్ర హైకోర్టు కానిస్టేబుల్ మెడికల్ టెస్టులు ఆపాలని ఆదేశించడం నిజంగా కెసిఆర్ ప్రభుత్వానికి సిగ్గుచేటని ఇప్పటివరకు జరిగిన అన్ని ఉద్యోగ పరీక్షలు నిర్వహించడంలో విఫలమైనట్లు స్పష్టంగా కనబడుతుందని బిజెపిఎం నాయకులు అన్నారు. కేవలం ఓట్లకోసం మాత్రమే కానిస్టేబుల్ అభ్యర్థుల ఫలితాలు ప్రకటించి మేము ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పుకునే ప్రయత్నం చేసి చివరికి వారి డొల్లతనాన్ని హైకోర్టు బయట పెట్టడంతో ఈ ప్రభుత్వానికి నిరుద్యోగులపై అలాగే ఉద్యోగ పరీక్ష నిర్వహణపై ఎటువంటి బాధ్యత లేదని తెలుస్తుందన్నారు. కనీసం పరీక్షలు కూడా సమర్థవంతంగా నిర్వహించలేని ఈ ప్రభుత్వానికి ఎన్నికల్లో నిరుద్యోగుల ఓటు అడిగే హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. రాష్ట్రంలో వైన్స్ టెండర్లు రెండు నెలలు కనీసం ముందుగానే ప్రకటించి పారదర్శకంగా నిర్వహించిన ప్రభుత్వానికి లిక్కర్‌పై ఉన్న మక్కువ విద్యార్థి యువతపై, నిరుద్యోగులపై లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో నిరుద్యోగ యువత బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని బిజెపిఎం నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపిఎం నాయకులు పికె నరసింహ, కురువలింగం, రాజాగౌడ్, బ్యాటరీ రాజు పాల్గొన్నారు.

తెలంగాణ సాంస్కృతికి
ప్రతిరూపం బతుకమ్మ పండుగ వేడుకలు

కల్వకుర్తిరూరల్, అక్టోబర్ 20 ప్రభాతవార్త: ఆడబిడ్డలకు అత్యంత ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగ. బతుకమ్మ పండుగ వస్తుందంటే 9 రోజుల పాటు గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. సాంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా మొదటి రోజు పెత్తరామవాస్య రోజును పురస్కరించుకొని ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చడమే బతుకమ్మ ప్రధానంశమని ప్రభుత్వాసుపత్రి వైద్యులు శివరాం అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి ఆవరణలో వైద్యుల ఆధ్వర్యంలో బతుమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మను పేర్చి ఆటపాటలాడారు. ఈ సందర్భంగా వైద్యులు శివరాం మాట్లాడుతూ మనిషికి, ప్రకృతికి మధ్య సంబంధాలకు ప్రతీకగా జరుపుకునే పూల పండుగా తెలంగాణ ప్రాంతానికే ప్రత్యేకమైనదన్నారు. ప్రకృతిలో లభించే అన్ని పూలను ఒక చోటుకు చేర్చి గౌరమ్మగా పూజించే గొప్ప గుణం తెలంగాణ సంస్కృతిలో భాగమన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

రైతురాజ్యం కెసిఆర్‌తో సాధ్యం..!

తెలంగాణను అన్నపూర్ణ తెలంగాణగా మార్చిన కెసిఆర్

కర్ణాటకలో కాంగ్రెస్ ఎన్నికై ఆరు నెలలైనా అమలుకాని గ్యారంటీలు

తెలంగాణలో చేస్తామంటే నమ్మేది ఎలా

కాంగ్రెస్ పార్టీకి కరెంటు గురించి మాట్లాడే దమ్ముందా

బిఆర్ఎస్ పాలనలో రూపాయి లేకుండా 24 గంటల కరెంటు

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి

ధరూర్,అక్టోబరు 20 ప్రభాతవార్త : మండల పరిధిలోని అల్లపాడు, గుర్రోనిపల్లి, దోర్నాల గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కెసిఆర్ బలపర్చిన గద్వాల అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మళ్లీ ఆశీర్వదించి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ముందు మీరు పాలిస్తున్న రాష్ట్రాలలో ఇక్కడ అమలవుతున్న పథకాలు అమలు చేయాలని తరువాతే తెలంగాణలో ఓట్లడగాలని అన్నారు. ఆ రాష్ట్రాలను నమ్మించి మోసం చేసి ఇక్కడ ఓట్లు అడగడానికి సిగ్గులేదా అని మండిపడ్డారు. ఇప్పుడు దేశంలోనే మొదటి రాష్ట్రంగా తెలంగాణ ఉందన్నారు. సీఎం కెసిఆర్ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత రైతులకు మిషన్ కాకతీయ, ఎకరాకు రూ. 10 వేల రైతుబంధు, రైతుభీమా 5 లక్షల రూపాయలు అందించడంతో పాటు త్రాగు, సాగునీరు, 24 గంటల ఉచిత కరెంటు అందించారు

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

న్నారు. ఇటీవల రైతులకు రూ.లక్ష రుణమాఫీ కూడా చేశామని గుర్తు చేశారు. వృద్ధులకు రూ 2016, దివ్యాంగులకు రూ. 4016 పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఇదివరకు ఆంధ్రలో ఎకరా భూమి అమ్మితే తెలంగాణలో 20 ఎకరాలు వచ్చేదని, ప్రస్తుతం తెలంగాణలో ఎకరా అమ్మితే రూ. కోటికిపైగా ధర పలుకుతుందన్నారు. ప్రతిపక్షాలు అమలు చేయలేని మేనిఫెస్టో సీఎం కెసిఆర్ ప్రకటించారని, ప్రజలు బిజెపి, కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. గద్వాల నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలంటే మరోసారి హ్యాట్రిక్ సీఎంగా కెసిఆర్‌ను ఇంకోసారి

ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి పద్మా వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు డిఆర్ విజయ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షులు ఈశ్వరయ్య, సర్పంచ్‌లు వీరన్నగౌడ్, మహబూబ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ నర్సింహులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్‌రాములు, వెంకటేశ్వర్‌రెడ్డి, సర్వారెడ్డి, శ్రీరాములు, రంగస్వామి, ప్రభాకర్‌గౌడ్, భీమ్‌రెడ్డి, డిఆర్ శ్రీధర్, విజయరెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, మహిళా నాయకురాలు రాధా, రాధమ్మ, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు సంగీత, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు చిట్టెం పురుషోత్తంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సంజీవ్, ఉపాధ్యక్షులు భరతసింహారెడ్డి, రఫిక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ గెలుపుకు ప్రజల ఆశీర్వాదం..

వంగూరు,అక్టోబర్ 20 ప్రభాతవార్త:రానున్న ఎన్నికల్లో అచ్చంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజును ముచ్చటగా మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ సాధించి సీఎం కేసీఆర్‌కు కానుకగా ఇచ్చేందుకు నల్లమల్ల ప్రజలు ఆశీర్వదిస్తున్నారని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. శుక్రవారం వంగూరు మండల పర్యటనలో భాగంగా తిప్పారెడ్డిపల్లిలో నిర్వహిస్తున్న ప్రచారంలో చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గులాభి కండువాను కప్పి సాధారంగా ఆహ్వానించారు. చేరిన వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గువ్వల బాలరాజును గెలిపించి అచ్చంపేట అభివృద్ధిని మరింత మెరుగుపర్చుకునేందుకు ముందుకు సాగుతామని, 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలోనే నల్లమల్ల ప్రాంత ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గడిపారని, రైతులు, ప్రజలు సాగు, తాగునీటికి ఇబ్బందులు లేక వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పర్చుకొని రైతు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించి రైతును అభివృద్ధి చేసిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని వారు పేర్కొన్నారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో రాష్ట్రం నల్లమల్ల ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, మా ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పర్చుకునేందుకు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు హామీద్, సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లాలుయాదవ్, మాజీ మండల అధ్యక్షులు గణేష్‌రావు, నరేందర్‌రావు, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు అంజి, సర్పంచ్‌లు లక్ష్మమ్మ, బాలస్వామి, సైదులు, శ్రీపతిరావు, పుల్లయ్యయాదవ్, పూర్ణచందర్, సురేష్‌యాదవ్, ఆనంద్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, ఎల్లారెడ్డి, దేవా, మల్లేష్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులతో గువ్వల బాలరాజు

నడిగడ్డ హక్కుల పోరాట సమితిలోకి
ఆహ్వానించిన జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్

ధరూర్,అక్టోబరు 20 ప్రభాతవార్త : మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు దాదాపు 25 మంది నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్ సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన కండువా కప్పి నడిగడ్డ హక్కుల పోరాట సమితిలోకి ఆహ్వానించారు.నడిగడ్డ హక్కుల పోరాట సమితిలో కొత్తింటి నర్సప్ప, అడవి రాముడు, నత్తి మాబన్న, అయ్యప్ప, నాగప్ప, కుక్కల నర్సన్న, ఆలూరు దేవప్ప, బొడ్డు దేవన్న, దొబ్బుల హనుమంతు, శాంభన్న స్వామి, మాబన్న, శివకుమార్ చేరారు. ఈసందర్భంగా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ నడిగడ్డలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, పేద వర్గాల తరపున ప్రశ్నించే గొంతుకగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి వేదికగా పోరాటం చేస్తున్నామని రాబోయే రోజుల్లో గద్వాల నియోజకవర్గం నుండి వచ్చే ఎన్నికల్లో పోటీలో నిలబడి గద్వాల కోటపై బహుజన జెండా ఎగురవేద్దామని ఈ సందర్భంగా ప్రజలు పూర్తి మద్దతు తెలిపి ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని కోరారు. మహనీయుడు అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే బలమైన ఆయుధంతో రాజ్యాధికారం వైపు ముందుకు సాగే విధంగా నడుచుకుందామని, నడిగడ్డలో విద్య, వైద్యం, సంక్షేమం అభివృద్ధి దిశగా మందుకు కొనసాగుదామని తెలిపారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ నాయకులు ఎల్లప్ప, మాలింగప్ప, ప్యాట్ల రాములు, మాబన్న, దేవన్న, నాగేష్, కటిక గోపాల్‌జీ, మల్లేష్, రమేష్, వెంకటన్న, నక్క సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారిని ఆహ్వానిస్తున్న రంజిత్‌కుమార్

దేవరకద్రలో ఊపందుకొన్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం..

- గ్రామాలలో జోరుగా నాయకుల పర్యటన

దేవరకద్ర,అక్టోబరు 20 ప్రభాతవార్త: దేవరకద్ర మండలంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు.ప్రజాప్రతినిధులు, నాయకులు సుడిగాలి పర్యటన చేశారు.ఇంటింటికి తిరిగి తమకే ఓట్లు వేయమని అభ్యర్థించారు.గత మూడు రోజులుగా ఈ ప్రచారాన్ని చేస్తున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో పార్టీ నాయకులు ముమ్మరంగా తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి అత్యధికంగా ఓట్లేసి గెలిసాంచాలని ఓటర్లను కోరారు.దేవరకద్రలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి,మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములుల అధ్వర్యంలో ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో వీరప్పయ్య దేవస్థానం చైర్మెన్ శివానంద్,పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్,వెంకటేశ్,బాలస్వామినాయకులు కొండభాస్కర్‌రెడ్డి, దొబ్బులి అంజనేయలు,జగన్,మెడికల్‌షాపురాము, యుగేందర్‌రెడ్డి, చల్మారెడ్డి,రాధాకృష్ణ,నరేశ్,సయ్యద్‌గౌస్,జకీలతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొంటున్నారు.పార్టీ చేపట్టిన ప్రజాసంక్షేమపథకాలను, ఎన్నికల మెనిఫెస్టోను ప్రజలకు వివరించారు.

దేవరకద్రలో ప్రచారం చేస్తున్న నాయకులు

జీన్గరాలలో ప్రచారం చేస్తున్న నాయకులు

గ్రామాలలో నేతల ప్రచారం..దేవరకద్ర మండలంలోని వెంకటాయపల్లిలో శుక్రవారం సర్పంచ్ సక్కరి అంజనేయులు అధ్వర్యంలో,జీన్గరాలలో సర్పంచ్ శ్యాసుందర్‌రెడ్డి,కౌకుంట్లలో యంపీటీసీ కిష్టన్న,తుమ్మిలి శేఖర్‌రెడ్డిల అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.బస్వాపూర్‌లో సర్పంచ్ హన్మంతు అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.అలాగే లక్ష్మీపల్లి,పెద్దగోప్లాపూర్‌లలో కూడ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నేడు దేవరకద్రలో బీఆర్ఎస్
విస్తృతస్థాయి పార్టీ కార్యకర్తల సమావేశం

దేవరకద్ర,అక్టోబరు 20 ప్రభాతవార్త: దేవరకద్రలో శనివారం బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.స్థానిక అమ్మాపూర్ రోడ్డు వద్దనున్న కరుణాకర్‌రెడ్డి కాంప్లెక్స్ వద్ద ఉయం 10.30లకు నిర్వహించే ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.కావున దేవరకద్ర,కౌకుంట్ల మండలాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పార్టీ నాయకులు కోరారు.

జోరుగా బిఆర్ఎస్ శ్రేణుల ఎన్నికల ప్రచారం

చిన్నచింతకుంట,అక్టోబరు20 ప్రభాతవార్త:మండలంలోని ఆయా గ్రామాలలో భారత రాష్ట్రసమితి నాయకులు, కార్యకర్తలు ఎన్ని కల ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. శుక్రవారం మండలంలోని పర్దీపూర్, చిన్నచింతకుంట,ఏదులాపూర్, పల్లమర్రి, అల్లిపూర్, గూడూరు, ముచ్చింతల తదితర గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు గడప గడపకు వెళ్లి కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో పాటు అధికారంలోకి వస్తే కెసిఆర్ మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధి చేపట్టిన ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి చెందిన కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కోటరాము, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆల ఇండియా ఫార్వర్డ్ బ్లాక్
పార్టీ అభ్యర్థిగా చింతలపల్లి జగదీశ్వర్‌రావు

వీపనగండ్ల,అక్టోబర్ 20,ప్రభాతవార్త: కొల్లాపూర్ నియోజకవర్గం నుండి గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఆశించి సీనియర్ నాయకుడు చింతలపల్లి జగదీశ్వరరావుకు కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ కేటాయించకుండా కాంగ్రెస్ అభ్యర్థిగా జూపల్లి కృష్ణారావు పేరు ప్రకటించిన తర్వాత స్వతంత్ర అభ్యర్థిగా సిజేఆర్ బరిలో ఉంటారని గత కొన్ని రోజుల నుండి ప్రజలు అనుకుంటున్న సమయంలో శుక్రవారం ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అధ్యక్షుడు జోగి రెడ్డి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలోకి చేరిన చింతలపల్లి జగదీశ్వర్ రావు ఆ పార్టీ నుండి అసెంబ్లీ అభ్యర్థిగా బి ఫారం అందుకున్నారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అధ్యక్షుడు జోగి రెడ్డి మాట్లాడుతూ కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నుండి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలోకి చేరిన చింతలపల్లి జగదీశ్వర్ రావును ఆహ్వానిస్తూ,కొల్లాపూర్ నియోజకవర్గంలో సింహం గుర్తుకు ఉన్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని,నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలకు కొనసాగించడానికి ముందుకొచ్చిన చింతలపల్లి జగదీశ్వర్ రావును కొల్లాపూర్ అసెంబ్లీ నుండి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా మోదటి అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది. అదేవిధంగా బీఫామ్ కూడా అందజేస్తున్నానని,నేతాజీ సుభాష్, చంద్రబోస్ ఆశయాలను నెరవేర్చాడానికి, చింతలపల్లి జగదీశ్వర్ రావును కొల్లాపూర్ అసెంబ్లీ నుండి గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు.ఈ సందర్భంగా సిజేఆర్ మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటున్నానని తెలియజేశారు.

సరస్వతీదేవి అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గామాత అమ్మవారు..

-కౌకుంట్ల,లక్ష్మీపల్లిలలో కొనసాగుతున్న దేవిశరన్నవరాత్రి వేడుకలు

దేవరకద్ర,అక్టోబరు 20 ప్రభాతవార్త: దేవరకద్ర మండలంలో దేవిశరన్నవ రాత్రి వేడుకలు శుక్రవారం ముమ్మరంగా కొనసాగాయి. ఆయా గ్రామాలలో ప్రత్యేకంగా ముస్తాబు చేసిన మండపాలలో కనకదుర్గ అమ్మవారిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా దేవరకద్ర,లక్ష్మీపల్లి కనకదుర్గామాత,కౌకుంట్లలలోని ఆలయాలలో అమ్మవారు ప్రతిరోజు వివిధ అలంకరణలలో భక్తకోటికి దర్శనమిస్తున్నారు. దాదాపు 9 రోజుల పాటు అమ్మవారిని సాంప్రదాయ రీతిలో పూజలు చేయడానికి ఆయా గ్రామాలలో అన్ని ఏర్పాట్లు చేశారు.

ఎన్నికలలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులది కీలక పాత్ర

■ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష

నారాయణపేట ప్రతినిధి,అక్టోబరు 20 ప్రభాతవార్త: ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులది కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం డిఆర్‌డిఎ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఎన్నికల ఘట్టంలో పోలింగ్ రోజు చాలా ముఖ్యమైనదని, పోలింగ్ సందర్భంగా చేయాల్సిన అన్ని అంశాలపై ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్ బుక్‌ను ప్రతి ప్రిసైడింగ్ అధికారి, సహాయ ప్రిసైడింగ్ అధికారులు తు.చ తప్పకుండా చదవడమే కాకుండా అందులోని అన్ని నియామాలను పాటించాలని కలెక్టర్ అన్నారు. ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం జారీ చేస్తున్న నూతన నిబంధనలు, రూల్స్ ప్రకారం ఎన్నికలను నిర్వహించాలని, ఎన్నికల పట్ల ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యంగా ఉండవద్దని ఆయన కోరారు. పోలింగ్ సందర్భంగా చేయాల్సిన విధులు, చేయకూడని వాటిపై ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. శిక్షణ పొందిన రోజు నుండి పోలింగ్ ముగిసే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ప్రిసైడింగ్ అధికారులుగా విధులు నిర్వహించే వారికి అన్ని అంశాలపట్ల పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులు ఎలాంటి పార్టీలకు, అభ్యర్థులకు అనుబంధంగా ఉండకూడదని, ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

శిక్షణ కార్యక్రమానికి హాజరైన అధికారులు

అమలు చేయబడుతున్నందున పూర్తి జాగ్రత్తగా విధులు నిర్వహించాలని చెప్పారు. పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు చేయాల్సిన పనులను చెక్‌లిస్టు తయారు చేసుకుని, దాని ప్రకారం విధులు నిర్వహించాలని, ప్రతి పనిపై శ్రద్ధ వహించాలని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ సందర్భంగా ప్రతి పిఓ తీసుకోవాల్సిన మెటీరియల్, ఈవిఎంల నిర్వహణ, ఓటరు జాబితా మార్కుడ్ కాపీ, పిఓ,ఎపిఓ, డైరీ, వారి విధులు, పోలింగ్ కేంద్రం బయట ప్రదర్శించాల్సిన సామాగ్రి, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించేవారు, మాక్ పోల్, ఈవిఎం, వివి ప్యాట్‌లను ఎలా అనుసంధానం చేయాలి వంటి అన్ని విషయాలు ఒకటికి రెండుసార్లు చదువుకోవాలని చెప్పారు. మరోసారి మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఇవ్వాలని ఆయన ట్రైనింగ్ నోడల్ అధికారిని ఆదేశించారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి ఇచ్చే పోలింగ్ పర్సంటేజ్ పూర్తి జాగ్రత్తగా వివరాలు సమర్పించాలని చెప్పారు. ఆర్డీఓ రామచందర్, డిఆర్‌డిఎగోపాల్‌నాయక్,డిబిసిడిఓ కృష్ణమాచారి, ఈఓ ఘని, అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు తదితరులు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

సరస్వతి దేవీ అలంకరణలో అమ్మవారు

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వెల్దండ, అక్టోబర్ 20,ప్రభాతవార్త మండల కేంద్రంలో బుధవార్‌పేట ఆంజనేయస్వామి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రోత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం అమ్మవారు భక్తులకు సరస్వతి దేవీ అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా జూలూరు బాలస్వామి, మాణిక్యమ్మ, ఉత్సవ కమిటీ చైర్మన్ జూలూరి సైదులు మానస, బొల్లంపల్లి అలంపల్లి కృష్ణ అనిత, భైరాపూర్ బాదం జగదీశ్వర్ శశికళ దంపతులు పూజలు, కుంకుమార్చన, వడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. పూజలు నిర్వహించిన దంపతులను ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ శాలువాలతో సన్మానించారు.కార్యక్రమంలో నాయకులు సంతోష్, అనిల్, ఉప్పుఆంజనేయులు,మిర్యాలరాజయ్య, పూరివజ్రలింగం,కుమార స్వామి ,బీకుమాండ్ల శ్రీనివాస్, మహిళలు భక్తులు తదితరులు ఉన్నారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

క్రీడాకారులతో జీఎంసీ అధ్యక్షులు శ్రీనునాయక్

వెల్దండ, అక్టోబర్ 20 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లో నివసించే క్రీడాకారులు క్రీడల్లో రాణించి ఉన్నతంగా రాణించాలని కుప్పగండ్ల పాలశీతలీకరణ కేంద్రం అధ్యక్షులు శ్రీనునాయక్ అన్నారు. క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉందని, క్రీడాకారులు తమకు నచ్చిన క్రీడా రంగంలో రాణించాలన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలోని కేస్లీతాండలో నిర్వహించిన తుల్జభవాని యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. గెలుపొందిన మొదటి జట్టు ఎల్లమ్మ రంగాపూర్ తండాకు రూ.20వేల నగదుతో పాటు షీల్డ్‌ను బీఎంసీ అధ్యక్షులు శ్రీనునాయక్, సర్పంచ్ బుజ్జి లక్ష్మణ్‌నాయక్ అందించారు.ద్వితీయ స్థానంలో నిలిచిన కేస్లీతాండకు చెందిన రూ.10వేల నగదుతో పాటు షీల్డ్‌ను అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మణ్‌నాయక్, నిర్వాహకులు, క్రీడాకారులు ఉన్నారు.

ముదిరాజ్‌లను విస్మరించిన పార్టీలకు గుణపాఠం చెబుతాం!

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బాదేపల్లి మల్లేష్ ముదిరాజ్

వెల్దండ, అక్టోబర్ 20 ప్రభాతవార్త: ముదిరాజ్‌లను విస్మరించిన పార్టీలకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బాదేపల్లి మల్లేష్ ముదిరాజ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించకుండా అన్యాయం చేస్తుందని, జనాభా ప్రకారం 60 లక్షలు ఉన్న ముదిరాజ్‌లకు బీఆర్ఎస్‌పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు కేటాయించకుండా అవమానపర్చిందని, అసెంబ్లీ బరిలో ఉన్న అన్ని అసెంబ్లీ పార్టీలు ముదిరాజ్‌లకు టికెట్లు కేటాయించాలన్నారు. బీసీ బీలో ఉన్న ముదిరాజ్‌లను బీసీఎలో చేర్చే విధంగా మెనిఫెస్టోను తయారు చేయాలన్నారు. త్వరలో ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ నిర్వహించి మా నిర్ణయాన్ని ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎర్ర శ్రీను ముదిరాజ్, యూత్ అధ్యక్షులు బొక్కల శ్రీనివాస్ ముదిరాజ్, చిలికేశ్వరం శంకర్ ముదిరాజ్,గొడుగు చంద్రయ్య, పుట్ట యాదయ్య, బొక్కల శేఖర్, పారేషాతో పాటు తదితరులు ఉన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో బతుకమ్మ వేడుకలు

వెల్దండ, అక్టోబర్ 20 ప్రభాతవార్త: తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీకగా నిలుస్తుందని ఎంపీపీ విజయ జైపాల్‌నాయక్, వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మహిళా ఉద్యోగులు బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ సునిత, సూపరింటెండెంట్ మోహన్‌లాల్, సీనియర్ అసిస్టెంట్ రేవంత్‌రెడ్డితో పాటు పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

జలంధర్‌రెడ్డికి మద్దతు తెలిపిన నిడుగుర్తి బిజెపి యువకులు

నారాయపేట ప్రతినిధి (ఉట్కూర్),అక్టోబరు20 ప్రభాతవార్త: ఉట్కూర్ మండలం నడుగుర్తి గ్రామానికి విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి సతీమణి పద్మజరెడ్డి, గీత శ్రీనివాస్‌రెడ్డిని నిడుగుర్తి గ్రామ బిజెపి యువకులు ఈ సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డికి మా యువకుల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు నర్సింహా, బిజెపి మండల ఉపాధ్యక్షుడు శంకరప్ప,బిజెవైఎం మండలకోశాధికారి వెంకటేష్, ఎస్టీమోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్, బిజెవైఎం నాయకులు కరుణాకర్, నరేష్, రవి, నరేష్, పవన్, శ్రీకాంత్, చంద్రకాంత్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

జోరు పెంచిన బీఆర్ఎస్..!

- ప్రచారంలో తలామునకలౌతోన్న నాయకులు - ఎమ్మెల్యే తరపున ఆల మంజుల,మున్సిపల్ చైర్మన్ల విస్తృత ప్రచారం

ఏకులగట్టుతండాలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల

భూత్పూర్ మున్సిపాలిటీ నాల్గోవార్డులో ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్

భూత్పూర్,ఆకోటర్ 20,ప్రభాతవార్త: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా బీఆర్ఎస్ భూత్పూర్ పట్టణ,రూరల్ ప్రాంతాల్లో విస్తృత ప్రచారానికి శ్రీకారం చుట్టింది.ప్రణాళిక ప్రకారం ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్థానిక నేతలు మున్సిపల్,మండల పరిషత్ చైర్మన్లతో ప్రత్యేకంగా సమావేశమై ప్రచార రచన చేపట్టారు. ఎక్కడి ప్రాంతాల నేతల్ని అక్కడే సంబంధిత వార్డులు, తండాలు,గ్రామాలకు పరిమితం చేసి ఎన్నికల ప్రచారం చేసేలా నిర్దేశించి ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నారు. ఎమ్మెల్యే సతీమణి ఆల మంజుల మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,ఆయా వార్డుల కౌన్సిలర్లు,ఆయా ప్రాంతాల నాయకులు, కార్యకర్తలను సమీకరిస్తూ గడిచిన వారం రోజులుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కొన్ని వార్డులు, గ్రామలతో పాటు తండాలలో విస్తృత ప్రచారం చేస్తున్నారు.గడిచిన ఐదు రోజులలో ఆల మంజుల 15తండాలలో గడపగడపకు తిరుగుతూ తన భర్త ఆల వెంకటేశ్వర్‌రెడ్డి రెండు మార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గంలో ఆల చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లడుగుతున్నారు.ఆల మంజుల వాల్యాతండా,మీట్యాతండా,ఎల్‌కెతండా, గబ్బుడితండా, బొట్లగడ్డతండా, పిల్లిగుండ్లతండా,గేగ్యతండా,నల్లగుట్టతండా,ఏకులగట్టు తండా,భట్టుపల్లి ఏవీఆర్ కాలనీలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆల సతీమణి ఆల మంజుల వెంట మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, మండల పరిషత్ అధ్యక్షుడు కదిరే శేఖర్‌రెడ్డి,మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ,ముడా డైరెక్టర్లు సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,మూస సాయిలు,సింగిల్ విండో చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షుడు మొల్గర నర్సింహులు గౌడ్,వైస్ ఎంపిపి నరేష్‌గౌడ్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,మేకల సత్యనారాయణ,టి మురళిధర్‌గౌడ్,బోరింగ్ నర్సింహులు,తూము శ్రీనివాస్‌రెడ్డి,సత్తూర్ అశోక్‌గౌడ్‌తో పాటు నాయకులు గడ్డం ప్రేమ్,గడ్డం రాములు,గడ్డం యాదయ్య,మూస బాలస్వామి,రాము రాథోడ్,గోపాల్ నాయక్,అంజనేయులు నాయక్,బాలకోటి,రామృష్ణ,ఆకుల వెంకటయ్య,వడ్ల బ్రహ్మయ్య,సత్తూర్ తిరుపతయ్యగౌడ్,బాజారు పరుశురాం,గడ్డం బీమా స్వామి,గడ్డం మునిస్వామి,మండి ఆటో వెంకటయ్య, తదితరులు ఉన్నారు.మండలంలోని తాటిపర్తిలో సర్పంచి,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఆకుల వెంకటయ్య ఈ నెల 18నుంచి 20వరకు మూడ్రోజుల పాటు తాటిపర్తితో పాటు శివారు తండాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఇదే విధంగా పోతులమడుగు గ్రామంలో మనమోని సత్యనారాయణ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.గోప్లాపూర్‌లో పార్టీ ప్రధాన కార్యదర్శి తూము శ్రీనివాస్‌రెడ్డి తండాలతో పాటు గ్రామంలో ప్రచారం నిర్వహించారు.అమిస్తాపూర్‌లో పట్టణ అధ్యక్షుడు మూస బాలస్వామి పట్టణంలోని వివిధ వార్డులలో విస్తృత ప్రచారం చేపట్టారు. ఇక మున్సిపల్ పట్టణ కేంద్రమైన భూత్పూర్‌లో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,పార్టీ సీనియర్ నాయకులు టి మురళిధర్‌గౌడ్, సత్తూర్ నారాయణగౌడ్‌లతో శుక్రవారం నాల్గోవార్డు,పదోవార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.మద్దిగట్ల గ్రామంలో ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,పార్టీ నాయకుడు,సింగిల్ విండో డైరెక్టర్ రాంరెడ్డి ఇతర నాయకులు, కార్యకర్తలతో కలిసి గడిచిన మూడ్రోజులుగా గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తున్నారు.

మద్దిగట్లలో ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి ప్రచారం చేస్తున్న దృశ్యం

సరస్వతి దేవీ అలంకరణలో వాసవీమాత

సరస్వతి దేవీ అలంకరణలో వాసవీమాత

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 20 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో 6వ రోజు వాసవీమాత సరస్వతి దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం7 గంటల నుంచి ప్రాంత:కాల పూజలు మరియు గోపూజ దంపతులచే విశేష పూజా అమ్మవారి ఉత్సవ మూర్తికి నిర్వహించారు. అనం తరం అశేష భక్తుల చేత సామూహిక పూజా కార్యక్రమాన్ని నిత్య హోమం నిర్వహించారు. పట్టణా నికి చెందిన అనేక మంది ఆర్యవైశ్యులు అమ్మవారికి వడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సాయంకాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవీ ఊరేగింపు నిర్వహించి నంది కోళ్ల సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఉత్సవాల్లో భాగంగా ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణానికి చెందిన అనేక ఆర్యవైశ్యులు అమ్మవారికి వడిబియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్ మాట్లాడుతూ 9 రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీని శాలువాలతో ఘనంగా సన్మానించి మెమెంటోను బహుకరించారు. కార్యక్రమంలో శ్రీనివాస, సిండికేట్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీని సన్మానిస్తున్న దృశ్యం

పేద ప్రజలకు అండ కాంగ్రెస్ పార్టీ

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి
- కాంగ్రెస్‌కి భారీగా చేరిన వివిధ గ్రామాల నాయకులు

కల్వకుర్తి, అక్టోబర్ 20 ప్రభాతవార్త: పేద ప్రజలకు అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి పలు పార్టీల నాయకులు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారందరికి కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయేనన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేసే మొదటి పని ప్రజలకు హామీ ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలపై సంతకం చేయడమేనన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. పార్టీ కార్యకర్తలు 40 రోజులు కల్వకుర్తి నియోజకవర్గంలో కష్టపడితే వారికి 5 సంవత్సరాల పాటు సేవకుడిగా పనిచేసా మన్నారు. సీఎం కేసీఆర్ వలన తెలంగాణ రాష్ట్రం రాలేదని, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ అని ఆయన తెలిపారు. కేసీఆర్ ఎన్నికల ముందు బీసీబంధు, దళితబంధు అంటూ ప్రజలను మభ్య పెడుతున్నారని, ఇది ప్రజలు గమనించాలన్నారు. మోసపూరిత మాటలను నమ్మి గోస పడవద్దని, బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మరని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో వెల్దండ మండలం రాచూర్, మాడ్గులమండలం పల్గుతాండ, చంద్రాయన్‌పల్లి,అన్నెబోయిన్‌పల్లి, కడ్తాల్ మండలం మైసిగండి గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన వందలాది మంది నాయకులు, కార్యకర్తలు కసిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు.

పార్టీలో చేరిన నాయకులతో కసిరెడ్డి నారాయణరెడ్డి

ప్రతి గ్రామ పంచాయతీలో సహకార సొసైటీ ఏర్పాటు చేయాలి

● నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నారాయణపేట ప్రతినిధి,అక్టోబరు 20 ప్రభాతవార్త: శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కమిటి సమావేశంలోఅధికారులతో మాట్లాడుతూ జిల్లాలో 280 గ్రామ పంచాయతీలు ఉన్నాయని నాబార్డు ఆధ్వర్యంలో కో ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేసి వ్యవసాయ పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, పట్టు పరిశ్రమ వ్యవసాయ తదితర శాఖల సహకారంతో కో ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేసి బలోపేతం చేయాలన్నారు. సొసైటీ ఆడిట్లను పూర్తి చేయాలని ఆదేశించారు.యాక్షన్ ప్లాన్, టూర్ మ్యాప్ ఏర్పాటు చేస్తే నాబార్డు టార్గెట్ పూర్తిచేయాలని తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈఓ,నాబార్డు అధికారి,జిల్లాకోఆపరేటివ్ అధికారి, డిఎఓ, మత్స్య శాఖ, పశు సంవర్ధకశాఖ అధికారులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు

మాగనూరు,అక్టోబరు20 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో ఈనెల 1వ తేదీ నుండి అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రాస్తారోకో కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. అందులో భాగంగానే జిల్లా కేంద్రంలో రాస్తారోకో చేస్తున్న వారిని పోలీస్ యంత్రాంగం అమానుషంగా లాఠీచార్జి చేసి మహిళలని కూడా చూడకుండా అంగన్‌వాడి టీచర్లపై అదేవిధంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాంపై లాఠీచార్జి జరిపి గాయపరచడమే కాకుండా అక్రమంగా వారిపై 370 సెక్షన్ల కింద హత్యాయత్నం కేసు నమోదు చేయడం జరిగింది.కావున అకారణంగా శాంతియుతంగా నిరసన చేపడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శిపై హత్యాయత్నం, కేసు నమోదు చేయడం సరైన పద్ధతి కాదని ఆ సెక్షన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కో కన్వీనర్ పుంజనూరు ఆంజనేయులు, సిఐటియు సీనియర్ నాయకులు భరత్‌కుమార్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్.ఆంజనేయులు,వ్యకాస సంఘంనాయకులు వాకిటి వెంకటయ్య, డివైఎఫ్ఐ నాయకులుగొల్లనరేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు సాకేత్ పాల్గొన్నారు.

వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ

క్రీడల్లో రాణించిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల అధ్యాపక బృందం

బిజినేపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త: వ్యవసాయ పాలిటెక్నిక్ క్రీడల్లో పాలెం విద్యార్థులు ఘన విజయం సాధించారు. అక్టోబర్ 17 నుంచి 19 వరకు జగిత్యాల వ్యవసాయ పరిశోధన స్థానం పరిధిలోని పొలాస జరిగిన ఇంటర్ పాలిటెక్నిక్ క్రీడల్లో పాలెం విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచారు. అన్ని క్రీడల్లో మొదటి మరియు 2వ స్థానాల్లో విజయాలు సాధించారు. ఓవరాల్ చాంపియన్‌షిప్ బాయ్స్ అథ్లెటిక్స్ ఇండివిజ్యూల్ చాంపియన్‌షిప్, సాంస్కృత కార్యక్రమాల్లో విజయాలు సాధించారు. ఎం.పూర్ణచంద్ర అనే విద్యార్థి జావలిన్ త్రో, లాంగ్ జంప్ విభాగంలో మొదటి బహుమతి 100, 200 మీటర్ల పరుగు పందెంలో రెండో బహుమతి,షెటిల్ బ్యాడ్మింటన్‌లో రెండో బహుమతి,100 మీటర్ల పరుగు పందెంలో 3 బహుమతి పొంది అద్భుత ప్రతిభను కనబరిచారు. విద్యార్థుల ప్రతిభను ప్రిన్సిపాల్ ఆఫ్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ డాక్టర్ మల్లారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, కళాశాల సిబ్బంది అభినందించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బిజినేపల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త: వెల్గొండ గ్రామంలో అమ్మపల్లి బుడ్డయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. గురువారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. అదే గ్రామానికి చెందిన దొబ్బలి బాల నాగయ్య ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడటంతో ఆయనను పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు గంగనమోని కుర్మయ్య తదితరులు ఉన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

వీపనగండ్ల మండల ఎస్సై రవి ప్రకాష్

వీపనగండ్ల,అక్టోబర్ 20,ప్రభాతవార్త: వీపనగండ్ల మండల స్థానిక ఎస్సై రవి ప్రకాష్ మాట్లాడుతూ.అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనిదని, పోలీస్ అంటేనే ప్రజలకు సేవ చేయడం అని అహర్నిశలు రాత్రి పగలను తేడా లేకుండా విధులు నిర్వహిస్తామని ,విధి నిర్వహణలో భాగంగా కుటుంబాలకు దూరంగా ప్రజల కోసం విధులు నిర్వహించాల్సి ఉంటుందని ప్రజలకు బాధ్యతతో సేవ చేసే వారు పోలీసులని,శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ముందుంటారని ఈ సందర్భంగా అన్నారు.

రాహుల్‌ను విమర్శించే స్థాయి కాదు

- ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు పీసీసీ నేత వినోద్‌కుమార్ హితువు

సమావేశంలో మాట్లాడుతున్న వినోద్‌కుమార్

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబర్ 20, ప్రభాతవార్తః రాహుల్ గాంధీ మీద విమర్శలు చేసే స్థాయి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు లేదని, కేవలం ముఖ్యమంత్రి తో మెప్పు పొందేందుకు స్థాయిని మరిచి మాట్లాడుతున్నాడని పీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర పర్యటనలో ఉన్న రాహుల్ గాంధీ కేసీఆర్ కుటుంబ పాలన, అవినీతి, ప్రజలకు ఇచ్చిన హామీలకు అమలు గురించి మాట్లాడడం జరిగిందన్నారు. ఆనాడు తెలంగాణ ఇస్తే టీఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తామనడం నిజం కాదా, దళితుణ్ని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మాట తప్పిన విషయాలను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులకు ఉలుకెందుకెన్నారు.రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. ముఖ్యమంత్రి కూతురు కవిత లిక్కర్ స్కాంలోఉన్న విషయాన్ని మర్చిపోయారా అని ప్రశ్నించారు. అనునిత్యం అబద్దాలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతూ మోసం చేస్తున్న నేత నువ్వని అన్నారు. కార్యక్రమంలో సిరాజ్‌ఖాద్రి, సీజే బెనహర్ పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట ప్రతినిధి,అక్టోబరు 20 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ శుక్రవారం నారాయణపేట టౌన్, పేట సర్కిల్ కార్యాలయాలను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతన రూరల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లకు సూచించారు. అనంతరం రూరల్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించి రిసెప్షనిస్టుతో పోలీస్ స్టేషన్‌కు ఎన్ని ఫిర్యాదులు వస్తాయని అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులు పెండింగ్‌లో లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ తెలిపారు.

విద్యార్థుల డాటా వందశాతం ఆన్‌లైన్ చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో రవీందర్

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్20, ప్రభాతవార్తః జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలలోని ప్రతి విద్యార్థి యూడీఐప్లస్‌లో నమోదు చేయాలని డీఈవో రవీందర్ ఆదేశించారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్‌వీఎం సమావేశం మందిరంలో జిల్లా ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాళ్లతో విద్యార్థుల ఆన్‌లైన్ డాటాపై సమావేశం నిర్వహించారు. ప్రతి పాఠశాలలోని డ్రాప్ బాక్స్‌ను క్లియర్ చేయాలనని సూచించారు. ప్రమోషనల్ ఆక్టివిటీ 100శాతం చేరువలో ఉన్నందునా ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. సీసీఈ మార్కుల ఎంట్రీని 100శాతం సాధించాలన్నారు. పదో తరగతి నామినల్ రోల్స్ ఈసారి నుంచి యూడీఐప్లస్‌లో సైట్ నుంచి తీసుకుంటారు కావునా ప్రతిపాఠశాలలోని ప్రతి తరగతివిద్యార్థి డాటానుఆన్‌లైన్ చేయాలన్నారు.సంబంధిత ఎంఈవోలు, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు మానిటరింగ్ చేయాల్సిందిగా ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈవో జయశ్రీ, ప్రణాళిక విభాగం కో ఆర్డినేట్ గోవర్ధన్‌గౌడ్, క్వాలిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, సహా యం గణాంకకోఆర్డినేటర్ శ్రీకాంత్,ప్రైవేట్ పాఠశాలలయాజమాన్యం పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సభ్యత్వ బీమా చెక్కు అందజేత

మృతుని కుటుంబానికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే జీరం

పానుగల్,అక్టోబర్ 20,ప్రభాతవార్త: కార్యకర్తలకు అండగా ఉన్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని కొల్లాపూర్ ఎమ్మెల్యే జీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం పానుగల్ మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన మీనిగ శ్యామలమ్మకు మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు.గ్రామానికి చెందిన బోయ స్వామి మార్చి 22న చేపల వేటకు వెళ్లి వలలో చిక్కుకొని మృతి చెందాడు.బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ పుండ టంతో ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన రెండు లక్షల రూపాయల చెక్కు ను మృతుడి భార్య శ్యామలమ్మ కు అందజేశారు.అనంతరం గ్రామానికి చెందిన ప్రవేట్ పిఈటీ రమేష్ భార్య అనూష అనారోగ్యంతో మృతి చెందా డు,మృతురాలి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావు,సింగిల్ విండో డైరెక్టర్ జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయుడు,సింగిల్ విండో మాజీ డైరెక్టర్ రాజేష్ రెడ్డి,గ్రామ నాయకులు హనుమంతురెడ్డి అశోక్‌నాయుడు,పరమేష్ రెడ్డి,రామకృష్ణ,రవి,అంబటి ప్రవీ ణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల విశ్వాసమే నా ధైర్యం

- హ్యాట్రిక్‌తో అచ్చంపేట ప్రజలకు రుణపడి ఉంటా...
- అభివృద్ధే నా గెలుపుకు దోహద పడుతోంది...
- ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విఫ్, గువ్వల బాలరాజు

అచ్చంపేట,అక్టోబర్ 20 ప్రభాతవార్త: ఎంతో ఆత్మవిశ్వాసంతో అచ్చంపేట ప్రజలు ముచ్చటగా మూడోసారి గెలిపించి హ్యాట్రిక్ సాధించి అచ్చంపేట అభివృద్ధి ఆకాంక్ష కోసం పాటు పడుతూ నిరంతరం చూపిస్తున్న ప్రజల విశ్వాసమే నా ధైర్యం, నా గెలుపు అని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం వంగూరు మండలంలోని కోనేటిపూర్, తిప్పారెడ్డిపల్లి, గాజర, నిజాంబాద్, ఉమ్మాపూర్, ఉప్పల్‌పహడ్ గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకు జీబీఆర్ కార్యక్రమానికి ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాల రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో పురవీధుల గుండా తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలను వివరించారు. తిప్పారెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ వేముల శీరిష వెంకటేశ్వర్‌రావు ఆధ్వ ర్యంలో మహిళలతో కోలాటాలు, నృత్యాలు, హారతులతో స్వాగతం పలికి వినూతన ప్రచారానికి నాంది పలికారు. అనంతరం వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. అచ్చంపేట ప్రాంతం గత పాలకుల నిర్లక్ష్యానికి, అభివృద్ధికి అమడదూరంలో ఉన్నదని, తెలంగాణ ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో వెనుకబడిన నల్లమల్ల ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేపట్టామని, ఆ అభివృద్ధే రానున్న అసెంబ్లీ ఎన్ని కల్లో తన గెలుపుకు దోహద పడుతుందన్నారు. మూడోసారి తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అచ్చంపేట గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురుతుందని ఆయన పేర్కొన్నారు. నల్లమల్ల ప్రాంతంలో సాగు, తాగునీరు లేక అల్లా డుతున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయిని ఏర్పాటు చేసి తాగు నీటిని అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించి ఆడపడు చులకు అండగా నిలిచామని ఆయన గుర్తు చేశారు. నల్లమల్ల ప్రాంతంలో సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు ఊరటను కలిగించేందుకు కేఎల్ఐ, డీఎల్ఐ ప్రాజెక్టులతో సాగునీటిని అందించడంతో పాటు మరిన్ని మండ లాలకు సాగునీటిని అందించేందుకు ఉమా మహేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యామని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు ఇస్తున్న దానికంటే ఎక్కువగా పెన్షన్లు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, రైతు భీమా పథకం ద్వారా రైతు కుటుంబంలో మృతి చెందిన కుటుం బాన్ని ఆదుకోవడానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను అందించామని, ఇప్పుడు తెల్లరేషన్ కార్డు కలిగిన ఏ కుటుంబంలోనైనా ఎవరు మృతి చెందిన వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి ఎక్స్‌గ్రేషియా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ప్రతిపక్షాలు కుట్రలు, కుతంత్రాలు పన్ని నాపై అసత్య ప్రచారాలు చేసి నల్లమల్ల ప్రాంత ప్రజలను పక్కదారి పట్టించేందుకు పథకం పన్నుతున్నారని, మీరెన్ని జిమ్మిక్కులు చేసిన అచ్చంపేట ప్రజల గుండెల్లో ఉన్నానని, ఆ ప్రజల ఆశీర్వాదంతోనే నా విజయం వరిస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు హామీద్, సింగిల్‌విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లాలుయాదవ్, మాజీ మండల అధ్యక్షులు గణేష్‌రావు, నరేందర్‌రావు, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు అంజి, సర్పంచ్‌లు లక్ష్మమ్మ, బాలస్వామి, సైదులు, శ్రీపతిరావు, పుల్లయ్యయాదవ్, పూర్ణచందర్, సురేష్‌యాదవ్, ఆనంద్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, ఎల్లారెడ్డి, దేవా, మల్లేష్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో టీడీపీ సీనియర్ నేత రావుల చేరిక

- కేటీఆర్,నిరంజన్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న రావుల, ఇతర టీడీపీ పార్టీ నేతలు
- బిఆర్ఎస్‌లో రావుల చేరికపై పలువురు టీడీపీ నేతల అసంతృప్తి

కేటీఆర్,నిరంజన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన రావుల చంద్రశేఖర్‌రెడ్డి

వనపర్తి ప్రతినిధి,అక్టోబర్ 20,ప్రభాతవార్త: నలభై సంవత్సరాలు పాటు టీడ ీపీ పార్టీలో కొనసాగిన ఆ పార్టీ జాతీయ పాలిటి బ్యూరో సభ్యుడు ,మాజి ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్ర వారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వ కుంట్ల తారక రామారావు నిరంజన్‌రెడ్డి సమక్షంలో రావుల చంద్రశేఖర్ రెడ్డి, పలువురు టీడీపీ నేతలు,ఆయన అనుచరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికీ కేటీఆర్ బిఆర్ఎస్ కండువాలు కప్పి సాధారంగా పార్టీ లోకి ఆహ్వానించారు.బిఆర్ఎస్ పార్టీలో రావుల చేరుతున్నారని గత రెండు మూడు రోజులుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతూ వచ్చింది.రావుల బిఆర్ఎస్ పార్టీలో చేరిక ఉమ్మడి పాలమూరు జిల్లా అంతటా చర్చనీయంశం గా మారింది.కానీ కొంతమంది టీడీపీ నేతలు మాత్రం రావుల బిఆర్ఎస్ పార్టీలో చేరిక పై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

రావుల రాజకీయ ప్రస్థానం: మొదట కానాయ పల్లి గ్రామ సర్పంచ్‌గా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన రావుల చంద్రశేఖర్‌రెడ్డి 1982లో ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు.తెలుగుదేశం పార్టీ ఉమ్మ డి పాలమూరు జిల్లాలో క్రియాశీల నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు.ఈ క్రమం లో 1989 నుంచి 1994 వరకు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు.1994 లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు.1999 లో జరిగిన ఎన్నికలలో తన మిత్రుడు చిన్నారుడ్డి చేతిలో ఓటమి పాలు అయ్యారు. తెలు గుదేశం పార్టీలో ఆయన ప్రాధమికను గుర్తించి 2001 లో రాజ్యసభ సభ్య నిగా ఎంపికయ్యారు.2009లో జరిగిన ఎన్నికలలో తిరిగి వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందిన రావుల చంద్రశేఖ ర్ రెడ్డి ఉమ్మడి జిల్లా రాజకీయాలలోనే కాకుండా రాష్ట్ర రాజకీయాలలోనూ ప్రధాన భూమిక పోషిస్తూ వచ్చారు.ఆ తర్వాత చంద్రబాబు నాయుడుకు అత్యంత సన్నిహితుడుగా ఉంటూ వచ్చారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వా త తెలుగుదేశం పార్టీకి ప్రజలలో ఆదరణ తగ్గింది.అయినప్పటికీ ఇతర పార్టీలోకి వెళ్లకుండా చంద్రబాబు నాయుడుకు నమ్మిన వ్యక్తిగా,టీడీపీ పార్టీలో కొనసాగుతూ వచ్చారు.ఎమ్మెల్యేగా,రాజ్యసభ సభ్యునిగా వనపర్తి నియోజక వర్గానికి ఆయన అందించిన సేవలు ప్రజల హృదయాలలో ఇప్పటికీ చిర స్థాయిగా ఉన్నాయి.ఈ కారణంగా చాలామంది అభిమానులు ఆయనను వెన్నంటే ఉన్నారు.2014 ఎన్నికల ఓటమి తర్వాత 2018 ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నారు.2023లో జరగనున్న ఎన్నికల్లో ఆయన పోటీ చేస్తారని అందరూ ఆశించారు.కానీ పోటీ చేసే విషయంపై క్లారిటీ ఇవ్వలేదు,కానీ ఒక్క సారిగా రావుల బిఆర్ఎస్ పార్టీలో చేరిక జిల్లా అంతటా చర్చనీయంశంగా మారింది.కానీ వనపర్తి నియోజకవర్గంలో రావుల వెంట కొనసాగిన పలువురు ముఖ్య నేతల మాత్రం రావుల వెంట బిఆర్ఎస్ పార్టీలో చేరక పోవటం చర్చకు దారితీసింది.

తెలంగాణ సాంస్కృతికి ప్రతీక బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ పోటీల్లో పాల్గొన్న మహిళలు, యువతులు

కల్వకుర్తి, అక్టోబర్20 ప్రభాతవార్త: తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని నాగర్‌కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్య క్షులు జూలూరి రమేష్‌బాబు, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్య క్షులు బచ్చు రామకృష్ణలు అన్నారు కల్వకుర్తి పట్టణంలో శ్రీ వాసవీ మాత కన్యాకపరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రోత్స వాల్లో భాగంగా బతుకమ్మ పోటీలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున బతుక మ్మలను అందంగా పేర్చి పోటీల్లో పాల్గొని దాండియా బతుకమ్మలు ఆడారు. 51 మంది మహిళలు, చిన్నారులు పోటీలకు హాజరయ్యారు. మొదటి విజేత గా స్వరూపరాణి నిలిచారు. లయన్ లేడి స్రవంతి జన్మదినం సందర్భంగా స్రవంతి రమేష్‌లు 5 మంది విజేతలకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బహమ తులను ప్రధానం చేశారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రొత్సాహక బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం బతుకమ్మ ప్రాముఖ్యతను, లయన్స్‌క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను వారు వివరించారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణతో పాటు పలువురు సభ్యులను శాలు వాలతో ఘనంగా సన్మానించి మెమెంటోను బహుకరించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్, వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, లయన్స్‌క్లబ్ కార్యదర్శి శ్రీధర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆశోక్, పట్టణ సంఘం అధ్యక్షులు శివ్వ జగదీశ్వర్, కమిటీ కార్యదర్శి రాఘవేందర్, రాము, కోశాధికారులు డాక్టర్ శ్రీను, కోటేశ్వర్, వాసవీక్లబ్ అధ్యక్షులు శ్రీనివాసులు, విజయ్,భాస్కర్, శోభన్,లయన్స్‌క్లబ్ కోశాధికారి గోవిందు శ్రీనివాస్, అప్పా యిపల్లి శ్రీనివాస్, మెంబరిషిప్ కమిటీ చైర్మన్ కిషన్ సభ్యులు, కంది ప్రవీణ్, తర్నికల్ శ్రీనివాస, పాపిశెట్టి శ్రీనివాస్, వీరేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణను సన్మానించి మెమెంటోను బహుకరిస్తున్న దృశ్యం

దేవీ కృపకు పాత్రులు కావాలి

కల్వకుర్తి, అక్టోబర్ 20 ప్రభాతవార్త: సమాజంలోని ప్రతి ఒక్కరు దైవభక్తి దైవ చింతన కలిగి ఉండాలని, దేవీ కృపకు పాత్రులు కావాలని ఆ జగన్మాత ఆశీ స్సులు ప్రజలందరికి ఉండాలని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆకాంక్షించారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ జూలూరి రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనం తరం ఎమ్మెల్యే భక్తులకు పలు సూచనలు చేశారు. మంచి నిర్ణయం తీసుకో వాలని కోరారు. మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, ఉమా మహేశ్వర దేవస్థానం చైర్మన్ కందూరు సుధాకర్‌లు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూల నక్షత్రం కావడంతో అమ్మవారిని సర స్వతి దేవీ రూపంలో అలంకరించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించా రు. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 2వేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శిం చుకున్న ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ కొండూర్ గోవర్ధన్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యదర్శి కలి మిచెర్ల రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాచిపెద్ది అశోక్, ప్రధాన కార్యదర్శులు బాదం రాఘవేందర్, రాము, కోశాధికారులు డాక్టర్ శ్రీనివాస్‌తో పాటు మహిళలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సతీమణి

గండీడ్,అక్టోబరు 20 ప్రభాతవార్త: గండీడ్ మండలంలోని వెన్నచేడ్ గ్రామంలో వికారాబాద్ డిసిసి అధ్యక్షుడు, పరిగి మాజీ ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్‌రెడ్డి సతీమణి ఉమా రామ్మోహన్‌రెడ్డి 6 గ్యారంటీలపై ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. గ్రామంలోని కొన్ని వార్డులలో ప్రచారం నిర్వహిస్తూ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి భూదందాలు, భూ సెటిల్మెంట్‌గాని ఎలాంటి అవినీతి లేకుండా ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా మీకు పని చేశారని నా భర్త రామ్మోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె వెన్నచెడ్ ప్రజలను కోరారు. కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితెందర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ గంగుల పుల్లారెడ్డి, మాజీ సర్పంచ్ గంగుల అనంత లక్ష్మారెడ్డి, సురేఖరెడ్డి, దివ్యరెడ్డి, శోభారాణి, చాకలి స్వప్న, సరిత, మాజీ సర్పంచ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొటాల చిన్నయ్య, ఉపసర్పంచ్ కమల, వార్డు మెంబర్లు రాధిక, వెంకటమ్మ, రవిందర్‌గౌడ్, పెద్దాపురం పెంటయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆశన్న,మైనార్టీ సెల్ అధ్యక్షులు మక్సుద్ అలీ, యూత్ నాయకులు ఎర్రగడ్డపల్లి జగన్ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు శరణప్ప, వీరేంద్రప్ప, ఆలేటి నరసింహులు, బాయికాడి వెంకటయ్య, టైలర్ పాషా, వెంకట్ యాదవ్, హరి ప్రశాంత్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

సరస్వతిదేవిగా అమ్మవారు



చిన్నచింతకుంట, అక్టోబరు20 ప్రభాతవార్త: మండలంలో దేవి నవ రాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులు దర్శనమిచ్చారు. మం డల కేంద్రంలోని శ్రీగంగా భవాని ఆలయం, శ్రీశివాల యంలో దేవి నవరాత్రి ఉత్స వాలు వైభవంగా కొనసాగుతు న్నాయి. అదే విధంగా మండ లంలోని లాల్‌కోట, పల్లమర్రి, బండర్‌పల్లి, మద్దూరు, అల్లిపూర్, కురుమూర్తి, అమ్మాపూర్, ముచ్చింతల తదితర గ్రామాల లో దేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.

సరస్వతి మాతకు పూజలు: చదువుల తల్లి సరస్వతి దేవి జన్మ నక్షత్రమైన మూల నక్షత్రాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో చిన్నారు లచే సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులచే అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. చదువుల తల్లిని పూజిస్తే విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆర్ఎస్ఎస్ నాయకులు చింతకాయల శంకరయ్య తెలిపారు. కార్యక్రమంలో పూజారిశ్రీను,మ్యాదరివెంకటేష్,నరెందర్‌జీ,చిన్నారులు పాల్గొన్నారు.

బిజినేపల్లి, అక్టోబర్20 ప్రభాతవార్త: శరన్నవరాత్రోత్స వాల్లో భాగంగా అమ్మవారు శుక్రవారం సరస్వతి దేవీ అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దేవీ మండపాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అలంకరణలు చేశారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతి అలంకరణలో భాగంగా చిన్నారుల కు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. మండపాల వద్ద సాయంత్రం బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలుచుకున్నారు. కుంకుమార్చన, లక్ష దీపార్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు

వనపర్తి క్రైం,అక్టోబర్ 20,ప్రభాతవార్త : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ బతుకమ్మ దేశానికి ఆదర్శమని,మన సంస్కృతి సాంప్రదాయం కాపా డుకోవడంలో మహిళలకు తగినంత గౌరవం కల్పించాలన్నారు. మహిళలు ఆత్మ గౌరవంతో బ్రతకడానికి ఇంకా ఆడపిల్లను పొట్టని ద్దాం,చదవనిద్దం,ఎదగనిద్దాం అని నివాదంతో బతుకమ్మను జరుపు కుందామని పేర్కొన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల పై జరు గుతున్న ఈ మిషన్ అరికట్టడంలో వెనుకబడ్డయని విమర్శించారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు,హింసకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం అవసరమని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయం ఉపాధ్యక్షురాలు కవిత,వార్డ్ కమిటీ మెంబర్స్ సుశీలమ్మ,శోభ,పార్వతి,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ బరిలో జగదీశ్వర్ రావు

వనపర్తి ప్రతినిధి,అక్టోబర్20,ప్రభాతవార్త: గత కొన్నేళ్ల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ.కొల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీని బలో పేతం చేసిన చింతలపల్లి జగదీశ్వర్ రావుకు కాంగ్రెస్ అధిష్టానం మొండి చేయి చూపింది.కొల్లాపూర్ టికెట్ వస్తుందన్న ఆశతో జగదీ శ్వర్ రావు పార్టీ బలోపేతం కోసం పని చేశారు.కానీ టికెట్ జూపల్లి కృష్ణారావుకు వచ్చింది.దీంతో జగదీశ్వర్ రావు కాంగ్రెస్ పార్టీ అది ష్టానంపై మండిపడ్డారు.అభిమానులు,కార్యకర్తలు అభీష్టం మేరకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నఉనండి కొల్లాపూర్ బరిలో ఆయన నిలువనున్నారు.దీంతో కార్యకర్తలు,అభిమానులు ఉత్సాహంతో వెలు వెత్తారు,ఏదిఏమైనప్పటికీ కాంగ్రెస్ పార్టీకి పని చేసిన జగదీశ్వర్ రావ ్కు టికెట్ రాకపోవడంతో ఆల్ ఇండియా ఫార్వర్డ్ నుండి కాంగ్రెస్